RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం, సెప్టెంబర్ 16, 2024 quicktodaynews.com





## ఘనంగా జాతీయ రైతునేత వై.వి.కృష్ణారావు 110వ జయంతి

**అనంతపురం సెప్టెంబర్ 15 క్విక్ టుడే న్యూస్**

ఏపిరైతుసంఘము అద్వర్యంలో తాడిపత్రి నెహ్రూ పార్కు యందు వై వి కృష్ణారావు110వ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా జిల్లా రైతుసంఘము అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, తాడపత్రి సీపిఐపట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ పాల్గొని అయనచిత్రపటానికిపూలమాలవేసిఘనంగా నివాళులు అర్పించడము జరిగింది.ఈ సందర్భంగా ఏపిరైతు సంఘం అనంతపురముజిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ..వై.వి.కృష్ణారావు 1915 సెప్టెంబరు 15న కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా పెద్ద ఓటుపల్లి గ్రామంలో జన్మించారు. 1951 నుండి 1987 వరకు వై.వి.కృష్ణారావుగారు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. 1986లో వై.వి.కె ఆఖిల భారత కిసాన్‌సభకు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.1993లో వై.వి.కె.గారు అఖిల భారత కిసాన్‌సభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడి 1997వరకు కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో 12 సంవత్సరాలుపాటు శాసనమండలిలో సిపిఐ గ్రూప్‌నాయకులుగా పనిచేశారు. 2010 డిసెంబరు 26వ తేదీన మరణించారు. వై.వికృష్ణారావు గారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు.తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో కీలకపాత్ర పోషించారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, ఆఖిల భారత కిసాన్‌సభ ద్వారా రైతాంగ ఉద్యమాలకు పూర్తికాలం అంకితమై పనిచేశారు. వ్యవసాయరంగానికి చెందిన పలు అంశాలపై పుస్తకాలు రచించారు. ప్రతిష్టాత్మక గ్రంధం ఆంధ్రప్రదేశ్ దర్శిని రూపొందించారు. జాతీయ అగ్రికల్చరల్ ధరల కమీషన్ సభ్యులుగా పనిచేశారు అందుకోసము అయనసేవలు కోనియాడుతూఅశయాలనుముందుకు తీసుకెళ్తామని తెలియచేయడము జరిగింది.ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గరైతుసంఘము అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, ఓబిరెడ్డి, ఏఐటియుసి నాయకులు ఉమాగౌడ్ ,రమణ,సీపీఐనాయకులు, రామాంజనేయులు, శీనా, అబ్రహం ,రామకృష్ణ, రైతులు సంజీవరెడ్డి, బాపిరెడ్డి, గంగయ్య ,కుల్లాయప్ప, రవి, ఓబులేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## నామకరణ మహోత్సవంలో ఎమ్మెల్యే సునీత

**అనంతపురం సెప్టెంబర్ 15 క్విక్ టుడే న్యూస్**

ధర్మవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి చిలకం మధుసూదన్ రెడ్డి మనుమరాలు బేబీ లిసామైరారెడ్డి నామకరణ మహోత్సవం కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి , అనంతపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జి టి.సి.వరుణ్, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల టీడీపీ నాయకులు, శ్రేయోభిలాషులతో కలసి పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతమ్మ హాజరయ్యారు.



## ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక మండపాన్ని దర్శించుకున్న బీసీ నేతలు

**కూకట్ పల్లి సెప్టెంబర్ 15(క్విక్ టుడే న్యూస్)**

వినాయక నవరాత్రుల ఉత్సవాలు భాగంగా కూకట్ పల్లి ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భూమయ్య నిరంజన్, జ్యోతి శీను, ఏఈ శీను, సీఎం సీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా, అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర, మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్.వి మహేందర్ కుమార్ పటేల్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ తదితరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం తీసుకొని ఆ విగ్నేశ్వరుని కృపకు పాత్రులు అయినారు, ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళా సోదరీమణులు సుకన్య, శైలజ, ఉమారాణి, మమత, పద్మావతి, రమ, జయ తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

### మహ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

### పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని దగ్గుపాటి సూచన

**అనంతపురం సెప్టెంబర్ 15 (క్విక్ టుడే న్యూస్)**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ప్రపంచ శాంతి స్థాపన కోసం మహమ్మద్‌ను చివరి ప్రవక్తగా నియమించాడని ముస్లింలు భావిస్తారన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాద్ ఉన్ నబీ ముస్లింలకు అత్యంత పవిత్రమైన రోజు అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీ ప్రజల సామాజిక ఆర్థిక ఆధ్యాత్మిక అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సోమవారం నిర్వహించే ఈ ర్యాలీలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారు సూచించిన విధంగా శాంతియుతంగా మహమ్మద్ ప్రవక్తను కీర్తిస్తూ పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



# మెరుగైన రహదారులు నిర్మిస్తాం

### ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

### ప్రజల సౌకర్యార్థం మరిన్ని ఆర్టీసీ బస్సులు

### ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో ఏర్పాటు చేస్తాం

### రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**అనంతపురం సెప్టెంబర్ 15 క్విక్ టుడే న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెరుగైన రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర ప్రజల సౌకర్యం మరిన్ని ఆర్టీసీ బస్సులతో పాటు పట్రికల్ బస్సులు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని, ప్రజా సంక్షేమమే ఎన్ డి ఏ ప్రభుత్వము యొక్క ముఖ్య లక్ష్యము అని రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో ఆరు నూతన బస్సులను వారు పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని విలీనం చేశారే కానీ సమస్యలు పరిష్కరించకపోవడం వలన ఆర్టీసీ ఉద్యోగుల యొక్క భద్రత జీవన విధానం కుంటూ పడిందని వారు మండిపడ్డారు. అంతేకాకుండా వైయస్సార్ పార్టీ కార్యాలయాల కోసం ఆర్టీసీ స్థలాలను కూడా తాకట్టు పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 90 రోజులకే ప్రతిరోజు రాష్ట్రంలో మూడు నూతన బస్సులను నడుపుతున్నామని, వచ్చే ఐదు సంవత్సరాలలో ఐదువేల నూతన బస్సులను తెప్పించేందుకు ముఖ్యమంత్రితో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే 1400 బస్సులకు గాను 600 బస్సులు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. చిత్తశుద్ధిగా సంకల్ప దిశలో వెళుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రస్తుతం మార్పు కనిపిస్తోందని, ఇంకను మరింత అభివృద్ధి దశలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు ఉంటుందని తెలిపారు.ఇందుకుగాను వారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు జిల్లా తరఫున తెలిపారు. ప్రతి గ్రామానికి నూతన రోడ్లు వేయటం మరమ్మత్తులతో కూడిన రోడ్లను తప్పకుండా వేయడం జరుగుతుందని తెలిపారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో జాతీయ రహదారులు కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పటికీ, వైయస్సార్ ప్రభుత్వం భూమి సేకరించకపోవడం వల్ల నేడు రహదారులు నిర్మించలేకపోయామని తెలిపారు. అనంతరం నూతన బస్సులో వారు కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా అధికారి మధుసూదన్, బిజెపి నాయకులు దూల రాజారెడ్డి, డి .చెర్లోపల్లి నారాయణస్వామి, ముదిగుబ్బా ఎంపీపీ ఆదినారాయణ, మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు, జింక రామాంజనేయులు, డిపో మేనేజర్లు సత్యనారాయణ , షేక్ ఇనాయతుల్లా, సూపర్వైజర్లు సికిందర్, శ్రీరాములు డిపో ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున డిఎస్పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నయ్యనాయుడు నేటి తరం ఇంజనీర్లకు స్ఫూర్తిదాయకం

### మ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం సెప్టెంబర్ 15 క్విక్ టుడే న్యూస్**

ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ సాంకేతిక విభాగం సలహాదారుడు కన్నయ్య నాయుడు నేటి తరం ఇంజనీర్లకు ఆదర్శమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. హైదరాబాదులోని మియాపూర్ లో గల మాతృశ్రీ నగర్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాధుని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ సాంకేతిక సలహాదారుడు కన్నయ్య నాయుడులు దర్శించుకున్నారు. వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కన్నయ్య నాయుడులు పాల్గొన్నారు. అనంతరం ఇంజనీర్స్ డే సందర్భంగా కన్నయ్య నాయుడును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్రంలోని ఇంజనీర్లకు దగ్గుపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ దేశ ప్రగతిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. నేడు ప్రజలకు అనేక అంశాలు సులభతరంగా అందుతున్నాయంటే..అది ఇంజనీర్ల ప్రతిభేనన్నారు. ఇటీవల తుంగభద్ర జలాశయం గేటు కొట్టుకపోయిన సమయంలో.. కన్నయ్యనాయుడు చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఆయన ఆలోచన పరిజ్ఞానంతో 70టీఎంసీలను నీటిని కాపాడగలిగారన్నారు. నీటి ప్రవాహంలో గేట్లు అమర్చడం అన్నది మాములు విషయం కాదని.. అందుకే కన్నయ్య నాయుడు నేటి తరం ఇంజనీర్లకు స్ఫూర్తిగా మారారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయనకు జలవనరుల శాఖ సాంకేతిక విభాగం సలహాదారుడిగా నియమించిందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



## చిన్నారులు మట్టి వినాయకులకు పూజలు చేయడం అభినందనీయం

**బోడుప్పల్, సెప్టెంబర్ 15 (క్విక్ టుడే న్యూస్) :**

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 17 డివిజన్ పరిధిలో రామ్ రెడ్డి నగర్ కాలనీ నందు చిన్నారులు సాత్విక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుని దర్శించుకుని కాలనీలోని పెద్దలు పాల్గొని అన్న ప్రసాదం తీసుకొని ఆ విఘ్నేశ్వరుని కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు. మహిళా సోదరులు .పిల్లలూ శివాజీ

# వినాయకనగర్‌లో వైభవంగా కుంకుమ పూజ



**జనగామ, సెప్టెంబర్ 15 (క్విక్ టుడే న్యూస్) :** జనగామ జిల్లాకేంద్రం వినాయకనగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన కుంకుమ పూజలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు వినాయకనగర్‌పరపతి సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

